ఆధునిక టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చింది రాజీవ్

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

విశాలాంధ్ర కొవ్వూరు/తాళ్లపూడి: దేశంలో స్థానిక సంస్థల బలపడడానికి, ఆధునిక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నేనని కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అరిగెలఅరుణ్ కుమారి అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో, చాగల్లు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దేవం గ్రామంలో పీసీసీ సభ్యులు జి.సాయిబాబా ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అరిగెల అరుణకుమారి హాజరయ్యారు. తాళ్లపూడి మండల ప్రెసిడెంట్ సాయన సుబ్బారావు , బ్లాక్ ప్రెసిడెంట్ కొణిదల శ్రీనివాస్, నియోజకవర్గ హ్యూమన్ రైట్స్ చైర్మన్ బొనిగే రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు అందే నాగభూషణం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ చౌదరి, బాపూజీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో పయనిచ్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దే నని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మార్టిన్ లూథరన్ దేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెలగ రామకృష్ణ లు పేర్కొన్నారు దేవరపల్లిలో మూడు బొమ్మల సెంటర్ వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో వారు పాల్గొన్నారు. మార్టిన్ లూథరన్ మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి అని అన్నారు 72 73 రాజ్యాంగం ద్వారా గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు కేంద్రం ద్వారా అందించిన ఘనత రాజీవ్ గాంధీ ఇదేనా అన్నారు కేంద్ర నిధులతో దేశంలో అన్ని గ్రామపంచాయతీలు ఆర్థికంగా నిలదీక్కుకున్నాయని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు రాజీవ్ గాంధీ శిలా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల శ్రీ హరిబాబు దేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెలగ రామకృష్ణ కు కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అరిగెల అరుణకుమారి పీసీసీ సభ్యుడు సాయిబాబు జిల్లా కార్యదర్శి చాపల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ వడయార్ పాలకుర్తి ప్రభాకర్ చౌదరి దాసరి కుటుంబరావు పాక చిన్నబ్బాయి అందె వెంకట నాగభూషణం సుంకర సత్యనారాయణ దాసరి కుటుంబరావు గుత్తికొండ సూరిబాబు పాపోలు గంగారావు కొవ్వూరు గోపాలపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

అమలాపురం: అమలాపురం నల్ల వంతెన వద్ద గల మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సమన్వయ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఆరిఫ్ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఏఐసీసీ మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పీసీసీ డెలిగేట్స్ అయితాబత్తుల సుభాషిణి, ధోనిపాటి విజయలక్ష్మి, బీసీ నాయకులు కుడిపూడి శ్రీనివాసరావు, రాయుడు వెంకటరమణ, మహిళ నాయకురాలు మహమ్మద్ షకిలా, రాయుడు గంగ భవాని, పార్టీ సీనియర్ నాయకులు తోపెల్ల సుబ్రహ్మణ్యం, జోగి అర్జున్ రావు, ములేటి వెంకటేశ్వరరావు, గంటి ప్రవీణ్ కుమార్, పులుసుగంటి ప్రకాష్, వస్కా బాబు, అయితా బత్తుల కుమార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం మామిడికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక సెంటర్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు గెద్దం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం, శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అతని పదవీకాలంలో, గాంధీ భారతదేశాన్ని ఆధునీకరించడం మరియు ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టారనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అప్పన శ్రీ రామ కృష్ణ, వేగి రామ కృష్ణ, వానరాసి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వంచన ప్రజలు మర్చిపోలేరు

విశాలాంధ్ర-అనపర్తి: టీడీపీ అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు చేసిన వంచనలు ప్రజలు ఇంకా మరచి పోలేదని అనడానికి దుప్పలపూడి వార్డు ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఓట్లే నిదర్శనమని పార్టీ మండల కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) ఎద్దేవా చేశారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ దుప్పలపూడిలో రెండు వార్డుల్లో మా పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించ డానికి నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణ, సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు లభిస్తున్న సంపూర్ణ మద్దతుగా చెప్పవచ్చని అన్నారు.టిడిపి సానుభూతిపరులకు డిపాజిట్లు కూడా దక్కకపోవడంలోనే ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణ ఏమిటో అర్థమవుతుందని రాంబాబు అన్నారు.స్వయంగా మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తోపాటు అనపర్తి టిడిపి నాయకులంతా దుప్పలపూడిలో ప్రచారం నిర్వహించిన ఏఎంసీ మాజీ చైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు కుటుంబ సభ్యురాలు పోటీ చేసి ఓటమి పాలు కావడం చెంపపెట్టు అని రాంబాబు అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందనే దానికి దుప్పలపూడి ఎన్నికలే నిదర్శనమని రాంబాబు పేర్కొన్నారు. అనంతరం దుప్పలపూడిలోని రెండు వార్డుల్లో విజయం సాధించిన వల్లభశెట్టి శివపద్మిని,దొండపాటి మణికంఠను వైసిపి నేతలు అభినందించారు. ఈ సమావేశంలో దుప్పలపూడి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వల్లభశెట్టి రామ సతీష్, పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి (ఎస్ ఎస్) తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కొవ్వూరు: ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందుతున్నాయని, ఇది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 124వ రోజు పర్యటన కొవ్వూరు టౌన్ 21వార్డు అచ్చాయమ్మ కాలనీలో ఆదివారం ఉదయం వినాయక గుడి వద్ద నుండి ఆమె ప్రారంభించారు పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసు కున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక కౌన్సిలర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. లబ్ది సమాచారంతో కూడిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను హోంమంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తానేటి వనిత మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నా రన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల, మత, పార్టీల కతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో స్పందన

విశాలాంధ్ర-రాజ మహేంద్రవరం రూరల్: ప్రతి నెల మూడో సోమవారం నిర్వహించే జిల్లా స్థాయి స్పందనలో రెవెన్యూ, ఇతర శాఖల అర్జీలతో పాటు పోలీసుశాఖకు చెందిన స్పందన అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ కే. మాధవీలత తెలిపారు. డివిజన్, మండల స్థాయి స్పందన కార్యక్రమం ఆగస్ట్ 21 సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ నెల మూడో సోమవారం పోలీసు అధికారులు, కలెక్టర్ కలిసి స్పందనలో అర్జీల స్వీకరించే ప్రక్రియలో భాగంగా ఆగస్ట్ 21 న జిల్లా కలెక్టర్ , పోలీసు అధికారులతో కలిసి ప్రత్యేక స్పందన రాజమహేంద్రవరం లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. అదేవిధంగా డివిజన్ స్థాయి లో ఆర్డీవో, మునిసిపల్ స్థాయిలో కమిషనర్లు, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి, గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ప్రజలు నుంచి సంబంధిత సిబ్బంది స్పందన అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10.30 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, మునిసిపల్, మండల, గ్రామ, వార్డు సచివాలయాలలో స్పందన ఫిర్యాదులు అందచేయా లని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రంలో ఒకేచోట హాజరై స్పందన అర్జీలు స్వీకరించాలన్నారు.

కోటసత్తెమ్మ ఆలయం కిటకిట

విశాలాంధ్ర-నిడదవోలు: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజు పాలెం లో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది.భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు,విశేష పూజలు నిర్వహించారని ఆలయ కార్యనిర్వాహణధికారి బళ్ల నీలకంఠం(శివ) ఒక ప్రకటనలో తెలిపారు.భక్తుల దర్శనార్ధమై అమ్మవారికి ప్రత్యేక పూలలంకరణ చేశారు.అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం అమ్మ వారికి భక్తుల ద్వార దర్శనం రూ 25,840లు,అన్నదానం రూ 3,729 ప్రసాదం వలన రూ22,835లు, ఇతరటికెట్స్ రూ 68,530లు మొత్తమురూ 1,20,934లు ఆదాయం గా లభించినట్లు నీలకంఠం తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ధర్మకర్తలమండలి సభ్యులు గాజుల రంగారావు, అయినీడి వెంకట కృష్ణ, రేలంగి మారుతి శివ భాస్కర రావు,ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు పర్యవేక్షించారని బళ్ల నీలకంఠంతెలిపారు.

మద్యం బ్రాండ్‌తో మంచినీళ్లు అమ్మొద్దు

విశాలాంధ్ర-కాకినాడ: దేశవ్యాప్తంగా బ్రాందీ విస్కీ, రమ్ము, జిన్ను, బీరు మున్నగు మద్యం ఉత్పత్తుల తయారీతో సరఫరా అమ్మకాలు నిర్వహించే వివిధ బ్రాండ్ సంస్థల పేరుతో డ్రింకింగ్ వాటర్ ప్యాకేజీ అమ్మకాలు ప్రచారాలు ప్రసారాలు చేయడం నిషేధించాలని జనవిజ్ఞాన వేదిక అనుబంధ మద్యపాన వ్యతిరేక జిల్లా ప్రచార కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం సాయంత్రం కాకినాడ జవహర్ వీధివివేక్ భవన్‌లో ఉమ్మడి తూగోజిల్లా కమిటీ కన్వీనర్ నక్కా సూర్యనారాయణ పౌరసంక్షేమసంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజుతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ మద్యానికి మంచినీటికి తేడా లేకుండా ఒకే బ్రాండ్ పేరు మీద లేబుళ్లు ముద్రించి తయారుచేస్తూ ప్రచార ప్రసార మాధ్యమాల్లో సెలబ్రిటీలతో ప్రమోట్ చేస్తున్న ప్రచారం మద్యం బ్రాండ్‌ను మరింత మార్కెట్ చేయడానికి మద్యానికి బానిస చేసే తీరుగా ఉందన్నారు. రమణరాజు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చట్టాలను మార్పు చేసి మంచినీటి అమ్మకాలు మద్యం బ్రాండ్ మీద లేకుండా నిషేధం చేయాలన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా ప్రజా చైతన్య సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు.

వినాయక ఆలయానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-సామర్లకోట: మండలంలోని పవర గ్రామంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొర బాబుచే వినాయక ఆలయానికి శంకు స్థాపన పూజలు ఆదివారం నిర్వహించారు. టీటీడీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న సిద్ధి వినాయకుని ఆలయానికి హౌసింగ్ చైర్మన్ కొబ్బరికాయలు కొట్టి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంఖుస్థాపన చేశారు. వైసీపీ రాష్ట్ర నాయ కులు ఆవాల లక్ష్మీ నారాయణ, పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ అచ్చి రాజు, నాయకులు వీరంరెడ్డి సీతామహాలక్ష్మీ ఆనంద్, నాగనబోయిన కామేశ్వ రరావు, ఎంపీపీ బీ సత్తిబాబు, ఎంసీసీ మెడిశెట్టి వీరభద్రం పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చదవటం మాకిష్టం

విశాలాంధ్ర-కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, కాకి నాడ కుళాయి చెరువు పార్క్‌లోని గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఆది వారం చదవటం మాకిష్టం -సండే స్టోరీ టైం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు కథలను చదివించడం, కథలు చెప్పడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు బాలల జ్ఞానం పెంచే గ్రంథాలయాలు, యుగపురుషుడు అంబేద్కర్‌అనే కథలను చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. గత 72 వారాలుగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న చదవటం మాకిష్టం కార్యక్రమానికి విద్యార్థులను హాజరు కావలసిందిగా కోరారు.

నూకాంబిక అమ్మవారికి త్రిశూలం సమర్పణ

విశాలాంధ్ర-ఆలమూరు: అంబేద్కర్ కొనసీమ జిల్లా ఆల మూరు మండలంలోని చింతలూరులోని నూకాంబిక అమ్మ వారికి ఆదివారం కొత్తూరు సెంటర్లో గల శ్రీ సీతారామ ఏజెన్సీస్ పెట్రోల్ బంక్ అధినేత కొవ్వూరి భాస్కర్ రెడ్డి కుమార్తె దేవి చైతన్య, సీతారామరెడ్డి దంపతులు 1.376 కేజీల వెండితో చేయించిన రూ.1.05 లక్షల విలువగల రజత త్రిశూలం బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ నూకపెయ్యి సూరిబాబు, వైసీపీ నాయకులు నామాల శ్రీనివాస్, చింతలూరు ఫణి, మార్గాని ఏసు, దేవస్థానం అధికారులు భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

నాడు ఆనందం... నేడు విషాదం

విశాలాంధ్ర-జగ్గంపేట: ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలు ఆనందభాష్పాలు కారిస్తే నేడు ఈ వైసిపి ప్రభుత్వంలో బాధాకర భాష్పాలు కారుస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు అన్నారు. మండలంలోని నరేంద్ర పట్నంలో భవిష్యత్ గ్యారెంటీ మహా శక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నరేంద్ర పట్నంగ్రామంలో మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలూరి బోసు బాబు, మారిశెట్టి భద్రం, క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చిన్న బాబు, కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పిఠాపురం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం

విశాలాంధ్ర-పిఠాపురం: పిఠాపురం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం జర్న లిస్టు మిత్రులు శ్రేయోభిలాషులతో ఘనంగా నిర్వహిం చారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి స్టాలిన్ కుమార్, సభ్యులు కేక్ కటింగ్ చేయగా అసోసియేషన్ ద్వారా జర్నలిస్టు మిత్రులకు సహాయ సహకారాలు అందిస్తున్న స్టాలిన్‌కు జర్నలిస్టు మిత్రులు సన్మానం చేశారు. భవిష్యత్తులో అసోసియేషన్ అభివృద్ధి చెంది పలు అభి వృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని మిత్రులు అభినందనలు తెలిపారు.

సురక్షిత మంచినీటి ట్యాంకుల క్లీనింగ్



విశాలాంధ్ర-కరప: కరప మండలం వివిధ గ్రామ పంచా యతీలో ఉన్న సురక్షిత మంచినీటి ట్యాంకు లను 15 రోజులకు ఒకసారి శుభ్రపరిచి వాటి వివరా లను వాటర్ ట్యాంకుల వద్ద ఉన్న బోర్డులలో నమోదు చేయాలని మండల పంచాయతీ విస్తరణ ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. పిడబ్ల్యూఎస్, ఓహెచ్ఆర్ఎస్, సిపిడబ్ల్యూఎస్, వంటి మంచినీటి ట్యాంకులను శుభ్రపరచి వాటి యొక్క ఫోటోలను అప్లోడ్ చేయాలని జిల్లా అధికారులు ఆదేశిం చారన్నారు. వాటరు ట్యాంకుల వద్ద ఉన్న జంగిల్స్‌ను తొలగించి ఎప్పటి కప్పుడు క్లీనింగ్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఉచితంగా నాణ్యమైన బియ్యం

విశాలాంధ్ర-చాగల్లు: మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ వారు మల్లవరం గ్రామంలో నిరుపేదలు ఐన 17 కుటుంబాలకు నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి లక్ష్మి సుభాషిని కాశి గంగాధర్ రావు కయాల రాణి జంగం నాగులు ఏసు భాస్కర్ రావు ఐనం సుబ్రమణ్యం మరియు గ్రామ వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు అని ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు తెలిపారు

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-సీతానగరం: ప్రతీ రైతు ఈ క్రాప్ నమోదు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి కె సూర్య రమేష్ తెలిపారు. మండలంలో గల అన్ని గ్రామాల్లో రైతులు తమ తమ పొలాలను మీ గ్రామాల్లో ఉన్న సచివాలయంలో ఉన్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చే ఈ క్రాప్ నమోదు చేయించి కావాలన్నారు. ఈ క్రాప్ నమోదు వల్ల ప్రభుత్వం నుంచి లభించు సబ్సిడీ, పంట అమ్మకాలు, ఏదైనా కారణం చేత పంట నష్టపోతే నష్టపరిహారం వంటి సదుపాయాలు ఈ క్రాప్ ఆధారంగా పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. కావున త్వరితగతిన రైతులు అందరూ ఈ క్రాప్ నమోదు చేయించకోవాలని కోరారు. వి ఐ ఐలు అందరూ కూడా ఈ పంట నమోదు పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ పంట నమోదులో ఏ సందేహాలు ఉన్న నేరుగా నన్ను సంప్రదించాలని సూచించారు.

అనాథలకు వస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-గోకవరం: తమ కుమార్తె జన్మదినాన్ని పురస్కరిం చుకుని తల్లిదండ్రులు లేని చిన్నారులకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతులు నూతన వస్త్రాలను అందిం చారు. ఇటీవల పాఠశాల సంద ర్శనకు వెళ్లిన సమయంలో తల్లి, తండ్రి లేని ఏడుగురు చిన్నారులు అక్కడ ఉన్నట్లు గుర్తించారు. వారితో కొంతసేపు మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శనివారం వారి కుమార్తె సావిత్రి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు వెళ్లి ఆ చిన్నారులకు ఇష్టమైన నూతన వస్త్రాలను అందించారు. అనంతరం వారి సమక్షంలోనే కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. వారికి ఏ అవసరం వచ్చినా తాము ఉన్నామని మర్చిపోవద్దు అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకర వెంకటరమణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మంజుల వేణి రాణి, ఇతర ఉపాధ్యాయ అధ్యాపక సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-అనపర్తి: అనపర్తి ఏరియా ఆసుపత్రిలో ఆదివారం డిసిహెచ్ఎస్ డాక్టర్ సనత్ కుమారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి లో ఆరోగ్యశ్రీ పథకం కింద రోగులకు వైద్య సేవలు అందించిన వాటి వివరాలు ఆరోగ్యశ్రీ పోర్టల్ లో అప్లోడ్ చేయవలసిందిగా ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ ను సనత్ కుమారి ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అమలు తీరును పరిశీలించినట్లు పేర్కొన్నారు. తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఏరియా ఆసుపత్రి పరిధిలో ఏఎన్ఎంల పోస్టుల భర్తీకి సంబంధించి ప్రాంతీయ సంచాలకులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సనత్ కుమారి తెలిపారు. ఆసుపత్రిలో శానిటేషన్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సనత్ కుమారి ఆదేశించారు.

బ్యాటరీల దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-తాళ్లపూడి: బ్యాటరీల దొంగ అరెస్ట్ మండల కేంద్రమైన తాళ్ళపూడిలో మెయిన్‌రోడ్‌లో గల వన్ ఇండియా ఏ.టి.ఎంలో బ్యాటరీలు దొంగతనం సంఘ టనలో పి.నాగరాజు అనే వ్యక్తి ని అరెస్ట్ చెసినట్లు తాళ్ళపూడి ఎస్సై కె.వి.రమణ తెలి పారు. ఇండియా వన్ ఏ.టి.ఎం జోనాల్ బాంక్ మేనేజర్ ఎస్. రవి కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. తాళ్ళపూడి డి.సి.సి.బి బ్రాంచ్ సమీపం లో గల తమ శాఖ ఏ.టి.ఎంలోని రూ. 40వేల విలువైన మూడు ఎక్సైడ్ బ్యాటరీలను దుండగులు చోరీ చేస్తున్న సంఘటన గురించి సమాచారం అందుకుని పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రమణ తెలిపారు.

వాస్తవాలు పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-తాళ్లపూడి: తాళ్ళపూడి లోని సినిమహల్ సెంటర్‌లో రోడ్‌కు అడ్డుగా ఉన్న గెడ్డర్లను తొలగించాలంటూ ఆ ప్రాంత రైస్‌మిల్లర్లు కోర్టులో పొందిన ఆర్డర్‌ను అమలు చేసేందుకు కొవ్వూరు ఆర్డీఓ మల్లిబాబు తన సిబ్బంది తో కలిసి తాళ్ళపూడిలోని సినిమహల్ సెంటర్ వచ్చారు. వాస్తవాలను తెలుసుకునేందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. సిబ్బందిని అడిగి కొన్ని రికార్డులను పరిశీలించారు.

ఆదుర్రులో పందెం రాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-మామిడికుదురు: ఆదుర్రు గ్రామంలో కోడి పందాలు ఆడుతున్న ముగ్గురు పందెం రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద 1650 రూపాయలు నగదు, మూడు పందెం కోళ్ళు స్వాధీనం చేసుకున్నామని నగరం ఎస్ఐ పివిఎస్ఎస్ఎన్ సురేష్ తెలిపారు. మండల పరిధిలోని ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే నగరం పోలీసులకి సమాచారం ఇవ్వాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

పుస్తక పఠనంతో మంచి భావన

విశాలాంధ్ర-కాట్రేనికోన: మంచి పుస్తకాలను చదవడం వల్ల మంచి భావనలు మన స్సులో పెరుగుతాయని, పుస్త కం మనిషిని విజ్ఞానం వైపు నడిపిస్తుందని ఉమ్మడి తూర్పు గొదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిఎల్‌ఎన్, ఎస్‌వి ప్రసాద్ అన్నారు. ఆదివారం కాట్రేనికొన మండల పరిధిలోని కందికుప్ప శాఖా గ్రంథాలయంను ఆయన వార్షిక తనిఖీ చేశారు. అనం తరం కాట్రినికోన గ్రంథాలయంను సందర్శించారు. ప్రతివారం నిర్వహించే చదవటం మాకిష్టం కార్యక్రమం నందు విద్యార్థిని, విద్యార్థులను పలు విషయాలను అడిగిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రసాద్ సంతృప్తి వ్యక్తం చేశారు. లైబ్రరియన్‌లు కె తులసిలక్ష్మి, వి శ్రీహరిరావు, విద్యార్ధిని, విద్యార్దులు. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మూడు గంటలకే ముక్కలు

విశాలాంధ్ర-జగ్గంపేట: అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది ఈ దృశ్యం. జగ్గంపేట పట్టణంలోని హైవే సర్వీస్ రోడ్డు వెంబడి ఉన్న డ్రైనేజీ పై వేసిన స్లాబ్లు మూడు గంటలకే ముక్కలయ్యాయి. నాణ్యత లేకుండా డ్రైనేజీపై స్లాబులు వేయడంతో వేసిన గంటల వ్యవధిలోనే అవి ముక్కలై ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యారు. హైవే అధికారుల పర్యవేక్షణ లోపంతో పాటు, కాంట్రాక్టర్ నాణ్యత లోపిస్తూ స్లాబులు వేయడంతో అవి ముక్కలైపోతున్నాయి. పద్మనాభ నగర్ కాలనీలోని ఒక వీధికి వెళ్లే డ్రైనేజీపై స్లాబ్‌లు కూలిపోయి ముక్కలవడంతో ఆ రహదారిలో వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే హైవే అధికారులు స్పందించి నాణ్యతతో స్లాబులు వేయించాలని గ్రామస్తులు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.